





హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, ముఠా గోపాల్, కాలేరు వెంకటేశ్, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, పార్టీ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, ఎం శ్రీనివాస్‌రావు, రావుల శ్రీధర్‌రెడ్డి, సలీం, పార్టీ నేతలు, కార్యకర్తలు

# ఎగరాలి జెండా.. కదలాలి దండు

మొదటిపేజీ తరువాయి...

కార్పొరేటర్లు, కార్యకర్తలతో బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సభ విజయవంతంపై శ్రేణులకు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలుగు నాట 25 ఏండ్లు మనుగడ సాగించిన రెండు పార్టీల్లో బీఆర్ఎస్ ఒకటని చెప్పారు. ఇన్నేండ్ల ప్రస్థానంలో అనేక ఎత్తుపల్లాలు ఎదుర్కొన్నామని గుర్తుచేశారు. కేసీఆర్ నాయకత్వంలో ఉద్యమ పంథాలో రాష్ట్రాన్ని సాధించిన ఘనత గులాబీ పార్టీకే దక్కిందని స్పష్టం చేశారు.

**అవమానాలను భరించి..**

నాడు కేసీఆర్ ఎన్నో ప్రతికూలతల మధ్య పార్టీని స్థాపించి, ఎన్నో ఎదురుదెబ్బలు తట్టుకొని, అనేక అవమానాలను భరించి రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ గుర్తుచేశారు. '2001లో మంత్రి పదవిని త్యజించి కేసీఆర్ బీఆర్ఎస్‌ను స్థాపించిన సమయంలో ఆయన వెంట ఇంత బలగం లేదు. అంగ, అర్థ బలం లేదు. ఢిల్లీలో కాంగ్రెస్, బీజేపీ, రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉన్నయి. తెలంగాణ కోసం ఎవరైనా కొట్లాడుతరా? లేదంటే గతంలో కాంగ్రెస్ నేతల మాదిరిగా రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల ఆకాంక్షను తాకట్టుపెడుతరా? అన్న అనేక అనుమానాలు ఉన్న రోజుల్లో కేసీఆర్ ఉద్యమాన్ని మొదలుపెట్టిండ్రు. బలమైన మూడు పార్టీలను ఎదిరించి ప్రత్యేక రాష్ట్ర పోరాటాన్ని సాగించిండ్రు. ప్రాణాలను పణంగా పెట్టి 2009 నవంబర్ 28న చేపట్టిన ఆమరణ దీక్షతోనే అప్పటి కాంగ్రెస్ సర్కారు తెలంగాణను ప్రకటించింది' అని ఉద్ఘాటించారు. ఒక్క నెత్తురు చుక్క కూడా చిందించకుండా ఉద్యమ పంథాలో సబ్బండ వర్గాలను ఏకం చేసి, ఆర్ఎస్ఎస్ నుంచి ఆర్ఎస్‌యూ దాకా సమీకరించి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు. తర్వాత అధికారం చేపట్టి పదేండ్లలో అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారని గుర్తుచేశారు. 'సాధించిన రాష్ట్రానికి సారథ్యం వహించే అదృష్టం మీకే దక్కింది' అని అప్పటి ప్రధాని మన్మోహన్, రాష్ట్రపతి ప్రణబ్‌ముఖర్జీ ఆశీర్వదించారని గుర్తుచేశారు. గొప్ప అడ్మినిస్ట్రేటర్ అని అప్పటి కేంద్ర మంత్రి అరుణ్ జైట్లీ ప్రశంసించారని చెప్పారు. కానీ ఇక్కడి కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాత్రం అలాంటి మహానేతపై అభాండాలు వేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు.

**ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండానే**

కాంగ్రెస్ నాయకులు, ఉద్యమంతో ఏమాత్రం సంబంధంలేని ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణ ఏర్పాటు ఘనత తమదిగా చెప్పుకోవడం విడ్డూరమని కేటీఆర్ పేర్కొన్నారు. '25 ఏండ్ల కిందట కొండా లక్ష్మణ్ బాపూజీ నిలయంలో ప్రస్థానం ప్రారంభించిన బీఆర్ఎస్.. 14 ఏండ్లు ఉద్యమ, పదేండ్లు అధికార పార్టీగా విజయవంతగా ముందుకు సాగుతున్నది.. ఏడాదిన్నరగా ప్రతిపక్ష పాత్రలో అద్భుతంగా ప్రజల తరఫున పోరాడుతున్నది' అని గుర్తుచేశారు. ప్రజలు ఏ బాధ్యత అప్పగించినా అందులో ఇమిడిపోయి ప్రజాగొంతుకను వినిపిస్తున్న గులాబీ జెండానే ప్రజల గుండె ధైర్యమని వ్యాఖ్యానించారు.

> బీఆర్ఎస్ పార్టీ మఖలో పుట్టి పుబ్బలో పోతదని అవమానించిన వారెందరో కనుమరుగైండ్రు. జనం ఏ బాధ్యత అప్పగించినా అందులో ఇమిడి పోయి ప్రజాగొంతుకను వినిపిస్తున్న గులాబీ జెండానే ప్రజల గుండె ధైర్యం. సమైక్య వాసన ఉన్న పార్టీలతో తెలంగాణకు ఒరిగేదేం ఉండదు.
>
> \- కేటీఆర్

**జీహెచ్ఎంసీ ఎన్నికల్లో చరిత్ర సృష్టించినం..**

2011లో జరిగిన జీహెచ్ఎంసీ ఎన్నికల్లో 150 డివిజన్లలో 99 గెలుచుకొని బీఆర్ఎస్ చరిత్ర సృష్టించిందని కేటీఆర్ గుర్తుచేశారు. '2018 అసెంబ్లీ ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేసినం. 2020లో జరిగిన గ్రేటర్ ఎన్నికల్లో ఎవరి మద్దతు లేకుండానే విజయం సాధించినం. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ జెండానే రెపరెపలాడింది. హైదరాబాద్ ప్రజల ముందు బీజేపీ, కాంగ్రెస్ ఆటలు సాగలేదు. మాయమాటలు పనిచేయలేదు. అన్ని ఎన్నికల్లోనూ రికార్డు స్థాయిలో గెలుపునందుకున్నం. హైదరాబాద్‌లో ఏ పార్టీ బలంగా ఉన్నదంటే చిన్న పిల్లాగాడినడిగినా బీఆర్ఎస్సే అని చెప్తరు' అంటూ స్పష్టంచేశారు. డీలిమిటేషన్‌తో హైదరాబాద్ పరిధిలోనే సీట్లు ఎక్కువగా పెరిగే అవకాశం ఉన్నందున పార్టీ బలోపేతంపై దృష్టిపెట్టాలని సూచించారు.

**సర్కారు దురాగతాలను ఎండగట్టాలె**

'హైదరాబాద్‌లో హైడ్రా, మూసీ, హెచ్‌సీయూ భూముల మసుగులో రేవంత్ సాగించిన అరాచకానికి అన్ని రంగాలు అతలాకుతలమైనయ్. రియల్ ఎస్టేట్ రంగం ముంబై, బెంగళూరులాంటి చోట్ల పుంజుకుంటే రేవంత్ చేతగానితనంతో హైదరాబాద్‌లో కుదేలైంది. నిర్మాణ రంగంతో పాటు అన్ని రంగాలు దెబ్బతిన్నయి. అన్ని వర్గాలు ఆగమైనయి' అని కేటీఆర్ నిప్పులు చెరిగారు. ఈ సర్కారు దురాగతాలను బీఆర్ఎస్ శ్రేణులు ప్రజల్లో ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పిచ్చి పనులతో ప్రజల్లో అసహ్యం పెరుగుతున్నదని, ఎన్నికలెప్పుడు వచ్చినా బీఆర్ఎస్‌ను గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తంచేశారు.

**డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు..**

ఈ ఏడాది పార్టీ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కేటీఆర్ తెలిపారు. డిజిటల్ విధానంలో సభ్యత్వం సేకరిస్తామని చెప్పారు. ఈ పరిస్థితుల్లో కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు ఉద్యమంలా సభ్యత్వ నమోదు చేపట్టాలని కోరారు. అలక్ష్యం చేయవద్దని, సేవలను గుర్తించి భవిష్యత్తులో పార్టీ ప్రాధాన్యమిస్తుందని స్పష్టంచేశారు. సభ ముగిసిన మరుసటి రోజు నుంచే పార్టీ కమిటీల ఏర్పాటుపై దృష్టి పెడతామని వెల్లడించారు. అక్టోబర్‌లో అధ్యక్షుడి ఎన్నిక పూర్తిచేస్తామని తెలిపారు. అనంతరం పార్టీ కార్యకర్తలకు శిక్షణ ఇప్పిస్తామని చెప్పారు. ఇందుకోసం అన్ని జిల్లాల పార్టీ ఆఫీసుల్లో కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు.

**బీజేపీ, ఎంఐఎంకు దూరంగా ఉంటాం..**

ఈ నెల 24న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలను బీఆర్ఎస్ బాయ్‌కాట్ చేసిందని కేటీఆర్ తెలిపారు. తాము బీజేపీ, ఎంఐఎంకు దూరంగా ఉంటామని స్పష్టంచేశారు. ఎవరితోనూ దోస్తానాలేదని కుండబద్దలు కొట్టారు. కార్పొరేటర్లు పార్టీ విధానానికి అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా విప్ జారీ చేస్తామని, ప్రతి ఒక్కరూ పాటించాలని ఆదేశించారు. ఎవరైనా ధిక్కరిస్తే ఉపేక్షించబోమని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, మల్లారెడ్డి, ఎల్బీ నగర్, అంబర్‌పేట, మల్కాజిగిరి, ముషీరాబాద్, కూకట్‌పల్లి ఎమ్మెల్యేలు సుధీర్‌రెడ్డి, కాలేరు వెంకటేశ్, మర్రి రాజశేఖర్, ముఠా గోపాల్, ఎమ్మెల్సీలు దాసోజు శ్రవణ్, సురభి వాణీదేవి, శంభీర్‌పూర్ రాజు, నాయకులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, సలీం, ఎర్రోళ్ల శ్రీనివాస్, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.



ఎల్కతుర్తిలో సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ తదితరులు

## కాంగ్రెస్ పాలనలో తిరోగమన దిశలో తెలంగాణ

- రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

ఎల్కతుర్తి, ఏప్రిల్ 19 : అమలుకు సాధ్యం కాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలనాపరమైన వైఫల్యాలతో తెలంగాణ తిరోగమనంలో పయనిస్తున్నదని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. కేసీఆర్ పదేండ్ల అద్భుత పాలనను ఐదేండ్లు వెనక్కి నెట్టిందని దుయ్యబట్టారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27న నిర్వహించనున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను శనివారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ.. పదేండ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దారని కొనియాడారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో ఇండ్లు కూలుస్తున్నదని, లగచర్లలో ఫార్మాసిటీకి భూ సేకరణ అంటూ గొడవలు సృష్టించిందని విమర్శించారు. హెచ్‌సీయూలో వృక్ష సంపదను తొలగించిన సర్కార్ అభాసుపాలైందని అన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో రాష్ట్రంలోని ఏ వర్గం కూడా సంతోషంగా లేదని అన్నారు. కేసీఆర్ సభ పెడుతున్నారంటే ఢిల్లీలో పెద్ద స్థాయిలో చర్చ జరుగుతున్నదని తెలిపారు. యూనివర్సిటీ గొడవలపై రాజ్యసభలో బీఆర్ఎస్ సభ్యులు ప్రశ్నిస్తే ఇతర రాష్ట్రాల సభ్యులంతా ఏం జరుగుతున్నదని ఆరా తీసినట్టు చెప్పారు.

## దాస్యంకు 1.30 లక్షల విరాళం అందజేత



ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు విరాళాల వెల్లువ కొనసాగుతున్నది. హనుమకొండలోని 31వ డివిజన్ న్యూశాయంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సమీకరించిన రూ.1.30 లక్షలను పార్టీ రజతోత్సవ పండుగ కోసం జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్‌కు అందించి ఉదారతను చాటుకున్నారు. కాగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్లు 10,116 రూపాయల చెక్కును మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డికి శనివారం అందజేశారు.

## కేసీఆర్ స్పీచ్ అంటే చాలా ఇష్టం

- ఆ మాటల తూటాలు వినేందుకు ఏ ఊరిలో మీటింగ్ పెట్టినా తప్పకుండా పోత
- అప్పట్ల డ్యూటీ ఎగ్గొట్టి మరీ సభకు పోయేవాడ్ని
- కేసీఆర్ వీరాభిమాని మేడిపల్లి సత్యనారాయణ



మేడిపల్లి సత్యనారాయణ

కోల్‌సిటీ, ఏప్రిల్ 19: 'నాకు ఏ పార్టీతోనూ సంబంధం లేదు. కానీ కేసీఆర్‌కు మాత్రం వీరాభిమానిని. ఆయన ఎక్కడ సభ పెట్టినా సార్ స్పీచ్ వినడానికైనా ఆ మీటింగ్‌కు వెళ్తా. అది ఎక్కడైనా ఉండని, ఏ టైంకు అయినా ఉండని, తప్పకుండ పొద్దుగాలనే లేచి మీటింగ్‌కు పోతుంట' అని సింగరేణి రిటైర్డ్ కార్మికుడు, పెద్దపల్లి జిల్లా గోదావరిఖని సప్తగిరి కాలనీకి చెందిన మేడిపల్లి సత్యనారాయణ శనివారం 'నమస్తే తెలంగాణ'తో తన మనోగతాన్ని పంచుకున్నాడు. ఆ వివరాల్లో ఆయన మాటల్లోనే... నేను మొదట్నుంచీ కేసీఆర్‌కు వీరాభిమానిని. అప్పట్ల సింగరేణిలో నౌకరి చేసేటప్పుడు ప్రత్యేక తెలంగాణ కోసం ఉద్యమం కొనసాగుతున్నది. కేసీఆర్ ఎక్కడ మీటింగ్ పెట్టినా, నేను మాత్రం ఒక రోజు నాకా (మస్టర్) పోయినా పర్వాలేదు అనుకొని డ్యూటీ ఎగ్గొట్టి మరీ మీటింగ్‌కే పోయేటోన్ని. ఇంట్లో వాళ్లు మీటింగ్‌కు వెళ్తే ఏమొచ్చింది? అనేటోళ్లు. ఆయన తెలంగాణ కోసం కొట్లాడుతుంటే మనం ఇంట్ల కూసుంటే బాగుండదు అని సర్దిచెప్పేవాడిని. పొద్దుగాల లేచి నా సొంత ఖర్చులతో బస్సు ఎక్కేవాడిని. మీటింగ్ దూర ప్రాంతంలో ఉంటే రైలు కూడా ఎక్కి మీటింగ్‌కు పోయి వచ్చిన రోజులున్నవి. ఎందుకో తెల్వదు గానీ, కేసీఆర్ స్పీచ్, ఆయన మాటల తూటాలు వినడానికైనా, మీటింగ్‌కు తప్పకుండా పోయేటోన్ని.

## రజతోత్సవ సభకు తరలిరావాలి

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- కరీంనగర్‌లో పోస్టర్ల ఆవిష్కరణ



ఎల్కతుర్తి సభ పోస్టర్‌ను కరీంనగర్‌లో గోడలకు అతికిస్తున్న ఎమ్మెల్యే గంగుల

కరీంనగర్ కార్పొరేషన్, ఏప్రిల్ 19 : ఈ నెల 27న ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు స్వచ్ఛందంగా తరలిరావాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లోని కోర్టు రోడ్డులో బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి పోస్టర్లను అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ రజతోత్సవ వేడుకలను పండుగలా నిర్వహిస్తున్నామని, కరీంనగర్ నియోజకవర్గం నుంచి వచ్చే వారి కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

## ఫెడరల్ స్ఫూర్తిని నిలబెట్టేలా బీఆర్ఎస్ సభ

**మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్**



ఎల్కతుర్తి, ఏప్రిల్ 19: దేశంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో జాతీయ పార్టీలు పూర్తిగా విఫలమైనట్టు శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ఆరోపించారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్‌కుమార్, పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. దేశంలో ఓ ప్రాంతీయ పార్టీ అయిన బీఆర్ఎస్ ఫెడరల్ స్ఫూర్తిని ప్రభావితం చేస్తున్నదని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ కలను సాకారం చేయడమే కాకుండా సాధించిన రాష్ట్రాన్ని కేసీఆర్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని కొనియాడారు.



మీడియాతో మాట్లాడుతున్న జగదీశ్‌రెడ్డి. చిత్రంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి, మాజీ ఎమ్మెల్యేలు వొడితెల, కిశోర్, నేతలు రాకేశ్‌రెడ్డి, సతీశ్ తదితరులు

## ప్రభుత్వం పడిపోవాలనే కోరికేం లేదు

- కాంగ్రెస్ పార్టీకి ఓటేసినందుకు రాష్ట్ర ప్రజలే బాధపడుతున్నరు
- భారీ బహిరంగ సభల నిర్వహణలో బీఆర్ఎస్ పార్టీదే రికార్డు బ్రేక్
- గత సభలకు మించి ఎల్కతుర్తి సభ విజయవంతం అవుతుంది
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి

ఎల్కతుర్తి, ఏప్రిల్ 19: కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవాలని కోరిక బీఆర్ఎస్‌కు లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలోని బీఆర్ఎస్ రజతోత్సవ సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మీడియాతో సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి పొరపాటున ఓటు వేశామని, ఐదేండ్లు భరించాలని ప్రజలే బాధపడుతున్నట్టు తెలిపారు. ఈ దరిద్రం పోవాలని ప్రజలే శాపనార్థాలు పెడుతున్నారంటే ప్రజల్లో ఎంత వ్యతిరేకత ఉన్నదో అర్థం చేసుకోవాలని సూచించారు. 25 వసంతాలు పూర్తవుతున్న సందర్భంగా రజతత్సోవ సభ ఏర్పాటు చేసుకోవాలనుకుంటే, ప్రజలు మాత్రం దీన్ని కాంగ్రెస్ వ్యతిరేక సభగా మార్చుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేసిన పొరపాటును సరిచేసుకోవాలంటే తప్పకుండా ఎల్కతుర్తి సభకు వెళ్లాలని, అక్కడి మట్టిని తాకాలని, కేసీఆర్ మాటలు వినాలని ప్రజలు ఉత్సాహం చూపిస్తున్నారని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ నిర్వాకం వల్ల ఏడాదిన్నరలోనే ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దుర్మార్గపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లేసిన ప్రజలే ఏడాదిలో తద్దినం పెట్టాలని చూస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో వచ్చిన పథకాలను నేడు ప్రజలు కోల్పోవడంతో ఈ సభకు రావడానికి ఉత్సాహం చూపుతున్నారని పేర్కొన్నారు. వారిచ్చిన హామీలు అమలు చేయడం పక్కన పెడితే, కనీసం కేసీఆర్ పథకాలను కూడా కొనసాగించలేకపోతున్నారని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా కనపడుతున్నదని, చేతికాని, దద్దమ్మ ప్రభుత్వంలో ఎలా ఇరుక్కున్నామని ఓట్లేసిన ప్రజలే బాధపడుతున్నారని తెలిపారు. అతి తక్కువ సమయంలో ఎక్కువ సభలు నిర్వహించిన రికార్డు బీఆర్ఎస్‌కు ఉన్నదని చెప్పారు. ఎక్కడా చూసినా రజతోత్సవ సభ మీదనే ప్రజలు చర్చించుకుంటున్నారని, ఈ సభ ద్వారా కేసీఆర్ ఏం చెప్తారోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్టు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు వొడితెల సతీశ్‌కుమార్, గ్యాదరి కిశోర్, బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ సతీశ్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, చింతం సదానందం, చింతల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న మాజీ మంత్రి సత్యవతిరాథోడ్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

## దేశమంతా ఎల్కతుర్తి సభ వైపే..

మహబూబాబాద్, ఏప్రిల్ 19(నమస్తే తెలంగాణ)/డోర్నకల్ : ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభ వైపే దేశమంతా చూస్తున్నదని, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని మాజీ మంత్రి సత్యవతిరాథోడ్ పిలుపునిచ్చారు. శనివారం మహబూబాబాద్‌లో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ క్యాంపు కార్యాలయంలో, డోర్నకల్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు.

## గులాబీ పండుగకు భారీగా కదలాలి

- మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి పిలుపు



గద్వాల, ఏప్రిల్ 19 : ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు దండులా కదిలిరావాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలం పాగుంట వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. గులాబీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. సభకు వెళ్లే ముందు ప్రతి పల్లెలో గులాబీ జెండాను ఎగురవేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరోసానిచ్చారు. కాగా ఉమిత్యాల తండాకు చెందిన 20 మంది యువకులు నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

## వాల్ రైటింగ్‌పై సున్నం కొట్టడంపై బీఆర్ఎస్ ఫైర్



ఎల్కతుర్తి బీఆర్ఎస్ సభ వాల్ రైటింగ్‌పై మున్సిపల్ అధికారులు సున్నం వేయడంపై పార్టీ శ్రేణులు మండిపడ్డారు. శనివారం మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు.

\- చెన్నూర్


# కళ్యాణమస్తు

..మీ జీవిత భాగస్వామి ఎంపికలో ఆత్మీయ బంధువు

## శ్రీ సౌభాగ్య మ్యారేజ్ బ్యూరో

రెడ్డి వధూవరులకు ప్రత్యేకంగా చూడబడును మరియు అన్ని కులముల పెండ్లి సంబంధములకు సంప్రదించండి:
16 Year's Experience
Dr. Smt. Konala Bhagyalakshmi Reddy,
Astrologer,
Ex:Telangana Marriage Bureau Association.
H.O: షాప్ నెం.48, HMDA కాంప్లెక్స్, తార్నాక, హైదరాబాద్
B.O: Opposite Sai Baba Temple, Dilsukhnagar,
Whatsapp: 9866044439



| వధువు కావలెను | వరుడు కావలెను |
| --- | --- |
| ★రెడ్డి:27 Yrs, 5'9", MS, Australia, PR, సాఫ్ట్‌వేర్, 60 Lakhs P/A, 20 Cr. ప్రాపర్టీ గల వరుడికి తగిన వధువు కావలెను. 7207930999 | ★రెడ్డి:29 Yrs, 5'5", MBBS, MD Doctor, 5 Cr. ప్రాపర్టీ, గల వధువుకి తగిన వరుడు కావలెను. 7207930999 |
| ★కమ్మ:28 Yrs, 5'11", B.Tech, సాఫ్ట్‌వేర్, 29 Lakhs P/A గల వరుడికి వధువు కావలెను. 9030315599 | ★కమ్మ:26 Yrs, 5'4", B.Tech., (NT) సాఫ్ట్‌వేర్, 17.6 Lakhs P/A గల వధువుకి తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★కాపు:28 Yrs, 5'6", B.Tech., సాఫ్ట్‌వేర్, 30 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★కాపు: 27 Yrs, 5'5", B.Tech, సాఫ్ట్‌వేర్, 32 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★మున్నూరుకాపు:30 Yrs, 5'8", B.Tech, సాఫ్ట్‌వేర్, 9 Lakhs P/A వరుడికి తగిన వధువు కావలెను. 9701960229 | ★మున్నూరుకాపు:30 Yrs, 5'4", B.Tech., సాఫ్ట్‌వేర్, 24 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★ముదిరాజ్:34 Yrs, 5'8", B.Tech., గవర్నమెంట్ జాబ్, 60,000/- P/M గల వరుడికి తగిన వధువు కావలెను. 9246960888 | ★ముదిరాజ్:28 Yrs, 5'2", B.Tech, సాఫ్ట్‌వేర్, 9 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★గంగపుత్ర:28 Yrs, 5'6", M.Tech., గవర్నమెంట్ జాబ్, 12 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9030315599 | ★గంగపుత్ర: 27 Yrs, 5'1", B.Tech., PGDCA, Canada, Accounts Executive గల వధువుకు తగిన వరుడు కావలెను. 9248064777 |
| ★మాల: 29 Yrs, 5'9', B.Tech., (IIT), సాఫ్ట్‌వేర్, 50 Lakhs P/A గల వరుడికి తగిన వధువు కావలెను. 9248064777 | ★మాల:25 Yrs, 5'2", B.Tech., సాఫ్ట్‌వేర్, 6 Lakhs P/A వధువుకు తగిన వరుడు కావలెను. 9030315599 |
| ★మాదిగ:29 Yrs, 5'8" B.Tech., సెంట్రల్ గవర్నమెంట్ జాబ్, 12 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 9701960229 | ★మాదిగ: 41 Yrs, 5'4", MCA సాఫ్ట్‌వేర్, Hyd, 26 Lakhs P/A గల వధువుకు తగిన వరుడు కావలెను. 9246960888 |
| ★CASTE NO BAR:28Yrs, 5'11" B.Tech., సాఫ్ట్‌వేర్, 24 Lakhs గల వరునికి తగిన వధువు కావలెను. 9246960888 | ★CASTE NO BAR:32 Yrs, 5'3", MS, USA, SWE, H1B, 130K గల వధువుకు తగిన వరుడు కావలెను. 9701960229 |
| ★2వ పెళ్ళి-యాదవ: 39 Yrs, 5'6", MS, USA, సాఫ్ట్‌వేర్, Hyd, 25 Lakhs P/A గల వరునికి తగిన వధువు కావలెను. 7207930999 | ★2వ పెళ్ళి-విశ్వబ్రాహ్మిణ్:30 Yrs, 5'4" B.Tech., సాఫ్ట్‌వేర్, 25 Lakhs P/A గల వధువుకి వరుడు కావలెను. 7207930999 |

**వధువు కావలెను**

★రెడ్డి: 30 సంవత్సరాలు, 5'7", బీటెక్ సివిల్, సాఫ్ట్‌వేర్ & బిజినెస్ చేస్తున్న వరుడుకి బీటెక్ చేసి ఉద్యోగం చేస్తున్న వధువు కావలెను. సెల్: 9493878527

**4 లైన్ల ప్రకటనకు 500/- (+ GST అదనం)**
**ప్రతి అదనపు లైనుకు 125/-**
**9848077857**